జడ్జి గోవర్ధన్‌రెడ్డికి మొక్క అందజేస్తున్న సైబర్ సెక్యూరిటీ సెల్ డీఎస్పీ శ్రీనివాస్‌రావు

సకాలంలో అభియోగ పత్రాలు అందించాలి

● జిల్లా జడ్జి గోవర్ధన్‌రెడ్డి

సూర్యాపేట సిటీ, మే 17 : సైబర్ నేరాల్లో నాణ్యమైన దర్యాప్తు చేసి సకాలంలో కేసు అభియోగ పత్రాలు కోర్టుకు అందించాలని జిల్లా జడ్జి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశానుసారం జిల్లా సైబర్ సెక్యూరిటీ డీఎస్పీ శ్రీనివాస్‌రావు శుక్రవారం జిల్లా జడ్జీని కలిశారు. సైబర్ మోసాలపై సమాచారం అందగానే కేసులు నమోదు చేసి నగదు బదిలీ జరుగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఈ సందర్భంగా ఆయన జడ్జికి వివరించారు. పోయిన డబ్బును బాధితులకు అందేలా కృషి చేస్తున్నట్లు చెప్పారు.ఈ కేసుల్లో నగదు త్వరగా బాధితులకు చేరేలా ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. జడ్జి స్పందిస్తూ సకాలంలో అభియోగ పత్రాలు కోర్టుకు అందించాలని సూచించారు. అలాగే లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకుని త్వరగా కేసుల పరిష్కారానికి పోలీసులు కృషి చేయాలని పేర్కొన్నారు.

పాత జాతీయ రహదారి విస్తరణ పనులను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ ప్రియాంక

సూర్యాపేట పాత జాతీయ రహదారి పనుల పరిశీలన

బొడ్రాయిబజార్, మే 17 : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పాత జాతీయ రహదారి ఎస్‌వీ కళాశాల నుంచి పీఎస్ఆర్ సెంటర్ వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను అదనపు కలెక్టర్ చొక్క ప్రియాంక శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జరుగుతున్న పనుల వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చేయించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆమె వెంట మున్సిపల్ కమిషనర్ బోళ్ల శ్రీనివాస్, ఈఈ జీకేడీ ప్రసాద్, డీఈ సత్యారావు,
ఏఈలు సుమంత్, వరుణ్, ఎస్.ఎస్.ఆర్.ప్రసాద్, రంజిత్ ఉన్నారు.

అసంక్రమిత వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

● డీఎంహెచ్‌ఓ డాక్టర్ కోటాచలం

బొడ్రాయిబజార్, మే 17 : అసంక్రమిత వ్యాధుల పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటాలచం అన్నారు. శుక్రవారం స్థానిక డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో వైద్య సిబ్బందికి బీపీ పరీక్షలు నిర్వహించి మాట్లాడారు. ఉప్పు వాడకం అధికం కావడంతో అధిక రక్తపోటు, గుండె జబ్బులు, గుండెపోటు సంభవించే అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఉప్పు వాడకాన్ని తగ్గిస్తే ఏటా లక్షల మంది ప్రాణాలు కోల్పోకుండా కాపాడవచ్చన్నారు. 5 గ్రాముల పరిమితి కంటే ఉప్పు తీసుకుంటే అధిక ముప్పు ఉంటుందని, ఎక్కువ ఉప్పు కలిగిన ఆహార పదార్థాలు తినడం వల్ల అన్నాశయ క్యాన్సర్, ఉబకాయం, అస్థియో పోరోసిస్, మెనియర్స్, మూత్రపిండాల వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నట్లు చెప్పారు. అధిక ఉప్పు వాడకం వల్ల బీపీ పెరిగి మరణాలు సంభవిస్తున్నట్లు తెలిపారు. జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్‌చక్రవర్తి మాట్లాడుతూ.. జీవనశైలి వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ప్రొగ్రాం అధికారి డాక్టర్ పెండెం వెంకటరమణ, అధికారులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బందికి బీపీ పరీక్ష చేయిస్తున్న డీఎంహెచ్‌ఓ డాక్టర్ కోటాచలం

మహిళా సంఘాలతో స్కూల్స్ యూనిఫామ్‌లు కుట్టించాలి

● ఏపీఎం కరుణాకర్

నూతనకల్, మే 17 : బడి పిల్లల యూనిఫామ్‌లు మహిళా సంఘాల సభ్యులతో కుట్టించాలని మండల ఐకేపీ ఏపీఎం కరుణాకర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించి మాట్లాడారు. మహిళా సంఘాల సభ్యులకు చేయూతనివ్వాలన్నా ఉద్దేశ్యంతోనే మహిళలకు స్కూల్ యూనిఫామ్‌లు కుట్టే అవకాశం ప్రభుత్వం ఇచ్చినట్లు తెలిపారు. బ్యాంక్ లింకేజీ, స్త్రీ నిధి రుణాలు వెంట వెంటనే రికవరీ చేయాలని సూచించారు. సమావేశంలో సీసీలు ముత్తయ్య, సరస్వతి, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కారు నంబర్‌తో మరో వ్యక్తి చలామణి

● పేట్ బషీరాబాద్ పీఎస్‌లో కేసు నమోదు

కుత్బుల్లాపూర్, మే 17 : మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ కారు నంబర్‌తో మరో వ్యక్తి చలామణి అవుతోందని ఎమ్మెల్యే వ్యక్తి గత పీఏ పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసుల కథనం ప్రకారం.. ఈ నెల 11న మెదక్ ఎమ్మెల్యే రోహిత్ సెల్‌ఫోన్‌కు ట్రాఫిక్ విభాగం నుంచి ఓ మెసేజ్ వచ్చింది. దానిని ఓపెన్ చూసి చూడగా.. సూర్యపేట ట్రాఫిక్ పీఎస్ పరిధిలో ఈ నెల 9వ తేదీ ఉదయం 10.11 గంటల సమయంలో అతివేగంతో దూసుకెళ్లడంతో ఫైన్ వేసినట్లు ఆ మెసేజ్‌లో ఉంది. ఒక ఫొటోను కూడా పంపించారు. ఆ ఫొటోను ఎమ్మెల్యే పరిశీలించగా.. తన వద్ద ఉన్న జీఎంసీ సియరా బ్లాక్ కలర్ వాహనం కాకుండా, ఫొటోలో వోక్స్ వ్యాగన్ వైట్ కలర్ కారు కనిపించింది. తన కారు నంబర్‌తో మరో వ్యక్తి చలామణి అవుతున్నాడని తెలుసుకొని, దీనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మెల్యే పీఏ ఎస్.ఆదిత్య రావు గురువారం
పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

ఆభరణాలు చోరీ చేశారంటూ.. హాకీ స్టిక్‌లతో దాడి

బంజారాహిల్స్, మే 17: ఆభరణాలు మాయం చేశారన్న అనుమానంతో తమ సంస్థలో పనిచేస్తున్న సిబ్బందిపై విచక్షణారహితంగా దాడికి పాల్పడిన ఘటనలో జూబ్లీహిల్స్‌లోని శ్రీ జువెల్లర్స్ యజమానితో సహా నలుగురిని జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. కిషన్ బాగ్ నివాసి ఆనంద్‌కుమార్ కుప్పే (35) 12 ఏండ్లుగా జూబ్లీహిల్స్ రోడ్ నం. 36లోని శ్రీజువెల్లర్స్‌లో క్వాలిటీ కంట్రోలర్‌గా పనిచేస్తున్నాడు. పదిరోజుల కిందట శ్రీజువెల్లర్స్‌లో నిర్వహించిన ఆడిట్‌లో కొన్ని ఆభరణాలు మిస్ అయినట్లు గుర్తించారు. వాటిని ఎవరు తీశారంటూ సిబ్బందిని వాకబు చేశారు. ఈ క్రమంలో ఈ నెల 16న సాయంత్రం 6 గంటల సమయంలో శ్రీ జువెల్లర్స్ యజమాని అభిషేక్ అగర్వాల్, స్టోర్ మేనేజర్ రామకృష్ణ, వర్క్‌షాప్ మేనేజర్ రాజేశ్ వ్యాస్ తోపాటు టి.సతీష్ కలిసి అనంద్‌కుమార్‌తో పాటు అతడి అసిస్టెంట్ సంతోష్‌రావును గదిలో బంధించి ఆభరణాలను మీరే చోరీ చేశారంటూ తీవ్ర పదజాలంతో దూషించారు. తాము చోరీ చేయలేదని వారు చెప్పినా వినిపించుకోకుండా హాకీ స్టిక్స్, బెల్ట్‌లతో విచక్షణారహితంగా దాడి చేశారు. దీంతో వారిద్దరికీ తీవ్ర గాయలయ్యాయి. ఈ మేరకు బాధితుడు ఆనంద్‌కుమార్ జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో ఐపీసీ 342, 324, 348 రెడ్‌విత్ 34 సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన పోలీసులు.. శ్రీజువెల్లర్స్ యజమాని అభిషేక్ అగర్వాల్, రామకృష్ణ, రాజేశ్ వ్యాస్, సతీష్‌ను అరెస్టు చేశారు.

బీఆర్ఎస్ శ్రేణులపై పోలీసుల వేధింపులు ఆపాలి

● నిబంధనలు అతిక్రమించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి
● బీఆర్ఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్



సూర్యాపేటలో ఎస్పీ రాహుల్ హెగ్డేకు వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంపీ బడుగుల, బీఆర్ఎస్ న్యాయ విభాగం నేతలు

సూర్యాపేట టౌన్, మే 17 : సూర్యాపేట నియోజకవర్గంతోపాటు జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలపై జరుగుతున్న అక్రమ కేసులు, దాడులు, వేధింపులను వెంటనే ఆపివేయాలని బీఆర్ఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు, మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ డిమాండ్ చేశారు. గత కొంత కాలంగా జరుగుతున్న అధికార పార్టీ ఆగడాలు, సహకరిస్తున్న పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ రాహుల్ హెగ్డేకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంత మంది అధికారులు ఉద్దేశ పూర్వకంగా బీఆర్ఎస్ నేతలను టార్గెట్ చేస్తూ అసభ్యకర పదజాలంతో దూషిస్తున్నారని ఆరోపించారు. వివిధ పనులపై గ్రామస్తుల తరపున పోలీస్ స్టేషన్‌కు వెళ్లే నిల్చోబెట్టి పరుష పదజాలంతో అవమానిస్తున్నారని తెలిపారు. చిన్నచితక విషయాలకు కేసుల పెడుతూ ఇబ్బందులకు గురి చేయడం మంచి పద్ధతి కాదని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో ఒక్క రాజకీయ కేసు కూడా లేదని, వేధింపులు ఇలానే కొనసాగితే ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఎస్పీ స్పందించి బీఆర్ఎస్ శ్రేణులపై జరుగుతున్న వేధింపుల విషయంలో జోక్యం చేసుకుని నిబంధనలు అతిక్రమిచిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట బీఆర్ఎస్ న్యాయ విభాగం నేతలు గోండ్రాల అశోక్, జటంగి వెంకటేశ్వర్లు, నల్లగుంట్ల అయోధ్య, మొదుగు వెంకట్ రెడ్డి, తళ్లమళ్ల హస్సేన్, ఒంటెద్దు నర్సింహారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి

● మండలాధ్యక్షుడు మున్న మల్లయ్య

నూతనకల్, మే 17 : వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరిచిన ఏనుగుల రాకేశ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు మున్న మల్లయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రెండుసార్లు ఈ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి గెలిచారని, ఈ ఎన్నికల్లో సమర్థవంతంగా పనిచేసే బీఆర్ఎస్‌నే గెలిపించాలని ఆయన కోరారు. సమావేశంలో వైస్ ఎంపీపీ జక్కి పరమేశ్, నాయకులు గుగులోతు నర్సింగ్‌నాయక్, చూడి లింగారెడ్డి, గుగులోతు సురేందర్‌నాయక్, బత్తుల సాయిల్‌గౌడ్, బిక్కి బుచ్చయ్య, వీరమల్ల యాదగిరి, వెంకన్న, ఏర్పుల లింగయ్య, సైదులు, లింగరాజు పాల్గొన్నారు.
మేళ్లచెర్వు : ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాకేశ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు సూరిశెట్టి బసవయ్య కోరారు. మండల పరిధిలోని రామాపురం గ్రామంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆయన వెంట పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొట్టె నరసింహారావు ఉన్నారు.

చెరువు కబ్జా కాకుండా చూడాలి

● కలెక్టర్‌కు పొనుగోడు గ్రామస్తుల వినతి

గరిడేపల్లి, మే 17 : మండలంలోని పొనుగోడు గ్రామంలో గల ఊరచెరువు చుట్టూ ఉన్న రైతులు మట్టితో పూడబోసి కలుపుకుంటూ చెరువును కబ్జా చేస్తున్నారని, దానిని కాపాడాలని కోరుతూ శుక్రవారం కలెక్టర్‌కు పలువురు గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. చెరువు విస్తీర్ణం 208.23 ఎకరాలు ఉండగా గతంలోనే 70 ఎకరాలను మట్టితో పూడ్చినట్లు తెలిపారు. వారం రోజుల నుంచి మరికొందరు మట్టితో పూడ్చి కబ్జా చేసే ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. కావునా అధికారులు స్పందించి చెరువుకు హద్దు రాళ్లు నిర్మించి చుట్టూ పెన్సింగ్‌ను ఏర్పాటు చేసి కబ్జాదారుల చెర నుంచి చెరువును కాపాడాలని కోరారు.

నేడు తిరుమలగిరిలో ఎమ్మెల్సీ పట్టభద్రుల సన్నాహక సమావేశం

తిరుమలగిరి, మే 17 : తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ తిరుమలగిరి నివాసంలో శనివారం ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల సమావేశం నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. ఉదయం 10 గంటలకు సమావేశం ప్రారంభం కానున్నట్లు వెల్లడించారు. సమావేశానికి మార్కెట్ చైర్మన్లు, ఎంపీపీ, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, రైతు బంధు సమితి కో ఆర్డినేటర్లు హాజరవుతున్నట్లు తెలిపారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు స్లిప్పుల పంపిణీ

నాగారం, మే 17 : ఈ 27న జరుగనున్న ఎమ్మెల్సీ పట్టభద్రుల ఉప ఎన్నికలో భాగంగా మండలంలోని లక్ష్మాపురంలో బీఎల్ఓ మల్లెపాక కవిత శుక్రవారం పట్టభద్రులకు ఓటరు స్లిప్పులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలువురు పట్టభద్రులు పాల్గొన్నారు.

21 నుంచి తెలుగు రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలు

చిలుకూరు, మే 17 : మండలంలోని జెర్రిపోతులగూడెం గ్రామంలో ఈ నెల 21 నుంచి 23 వరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలు జరుగనున్నట్లు నిర్వాహకులు శుక్రవారం తెలిపారు. గ్రామానికి చెందిన రణబోతు రంగారెడ్డి, గార్ల పాటి జానకీరాములు 5వ వర్ధంతి సందర్భంగా భగత్‌సింగ్ యూత్ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు యూత్ సభ్యులు తెలిపారు. ప్రథమ బహుమతి రూ.75,016, రెండవ-50,016, మూడవ-35,016, నాల్గవ-25,016, ఐదవ-20,016, ఆరవ-15,016, ఏడవ-12,016, ఎనిమిదవ బహుమతి రూ.10,016తో పాటు బెస్ట్ రైడర్, బెస్ట్ క్యాచర్, బెస్ట్ డీఫెన్స్ టీమ్‌లకు ప్రత్యేక బహుమతులు అందజేయనున్నట్లు వెల్లడించారు.

ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు

నాగారం, మే 17 : మండలంలోని పసునూరు మోడల్ స్కూల్‌లో 2024-25 విద్యా సంవత్సరానికి ఇంటర్ ఫస్టియర్‌లో ప్రవేశాలకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కుంట రమేశ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ గ్రూపుల్లో 160 సీట్లు ఖాళీగా ఉన్నట్లు వెల్లడించారు. 10 తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఈ నెల 31 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 9848938934 నంబర్‌కు కాల్ చేసి సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

వృద్ధులకు దుస్తులు పంపిణీ

మఠంపల్లి, మే 17 : మండల కేంద్రంలోని సెయింట్ జోసఫ్ వృద్ధుల ఆశ్రమంలో దివంగత భువనగిరి ఆగ్నేసమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె కుమారుడు ప్రకాశ్‌బాబు వృద్ధులలకు దుస్తులు, పండ్లు, అన్నదాన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఆశ్రమ ఇన్‌చార్జి, సుపీరియర్ రెవరెండ్ సిస్టర్ రూబీ, హెచ్ఎం సుజాత పాల్గొన్నారు.

భూసారానికి అనుగుణంగా మందుల వాడకం

● కేవీకే మృత్తికా శాస్త్రవేత్త కిరణ్

గారకుంటతండాలో భూసార పరీక్షకు మట్టిని సేకరించే విధానాన్ని వివరిస్తున్న శాస్త్రవేత్త కిరణ్

గరిడేపల్లి, మే 17 : రైతులు తమ వ్యవసాయ భూమిలో భూసార పరీక్షలు చేయించుకుని తదనుగణంగా మందులు వాడడం ద్వారా మంచి దిగుబడులను పొందవచ్చని గడ్డిపల్లి కేవీకే మృత్తికా శాస్త్రవేత్త అరిగెల కిరణ్ అన్నారు. మండలంలోని గారకుంటతండాలో శుక్రవారం భూసార పరీక్షల కోసం మట్టిని సేకరించే విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు అధిక దిగుబడులు సాధించాలనే ఉద్దేశ్యంతో రసాయనిక ఎరువులను ఇబ్బడిముబ్బడిగా వాడడం ద్వారా ఖర్చులు పెరగడంతో పాటు వాటి అవశేషాలు పంట దిగుబడుల్లో మిగిలిపోయి ఆరోగ్యంపై ప్రభావం చూపే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. భూసార పరీక్షలు చేయడం ద్వారా భూమిలో పోషకాల పరిమాణమే కాకుండా భూమిలోని చౌడు, సున్నం శాతంను సైతం గుర్తించవచ్చన్నారు. దానికి అనుగుణంగా ఎరువులు వేసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో కేవీకే సిబ్బంది ఎ.నరేశ్, బచ్చు వెంకటేశ్వర్లు, రైతులు జి.నరేందర్‌నాయక్, జి.కల్యాణి, సరోజన, గోపి పాల్గొన్నారు.

ఘనంగా నర్సింగ్ దినోత్సవం

స్టాఫ్ నర్స్ స్వాతిని సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల, మే 17 : ప్రపంచ నర్సింగ్ దినోత్సవాన్ని నేరేడుచర్లలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పీహెచ్‌సీలో సేవలు అందిస్తున్న స్టాఫ్ నర్స్ స్వాతిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి, వైద్యాధికారులు సౌమ్యశ్రీ, ఆర్.శృతి, క్లబ్ సభ్యులు జిలకర రామస్వామి, కందిబండ శ్రీనివాస్, కర్రి సూర్యనారాయణరెడ్డి, యూసుఫ్, విశ్వనాథ్, సైదిరెడ్డి, సైదులు, పీహెచ్‌సీ సిబ్బంది నర్సయ్య, హేమలత, జయమ్మ, సత్యనారాయణ పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన ఆటో

రోడ్డుపై అడ్డంగా పడిన విద్యుత్ స్తంభం

మునగాల, మే 17 : మండలంలోని తిమ్మారెడ్డిగూడెం శివారులో రోడ్డుపై ఉన్న విద్యుత్ స్తంభాన్ని శుక్రవారం ఆటో అదుపుతప్పి ఢీకొట్టడంతో స్తంభం విరిగి రోడ్డుకు అడ్డంగా పడింది. నిత్యం రద్దీగా ఉండే రహదారిపై ఒక్కసారిగా స్తంభం పడడంతో ఆ సమయంలో ఎవరూ అటుగా రాకపోవడంతో ప్రమాదం తప్పింది. స్థానికులు విద్యుత్ అధికారులకు సమాచారం అందించగా విద్యుత్ ప్రసారాన్ని నిలిపివేశారు. రోడ్డు విస్తరణ పనులు జరిగినప్పుడు విద్యుత్ అధికారులు స్తంభాలను రోడ్డు పక్కన ఏర్పాటు చేయకపోవడంతో గతంలోనూ పలువురు ప్రమాదాల భారిన పడ్డారు. సిబ్బంది మరమ్మతులు చేసి గ్రామానికి విద్యుత్ ప్రసారాన్ని పునరుద్ధరించారు.

ఆలయ ప్రహరీ నిర్మాణానికి విరాళం

చిలుకూరు, మే 17 : చిలుకూరు గ్రామ శివారులో గల వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ ప్రహరీ నిర్మాణానికి శుక్రవారం సూర్యాపేటకు చెందిన కత్తురోజు బ్రహ్మచారి ఆదిలక్ష్మీ దంపతులు రూ.2.16 లక్షలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ మఠాధిపతి పమ్మి బ్రమ్మయ్యచారి సన్మానించారు. ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు.

ఆత్మకూర్.ఎస్ : క్రాంతిరెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

పలు కుటుంబాలకు మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి పరామర్శ

ఆత్మకూర్.ఎస్, మే 17 : బీజేపీ సోషల్ మీడియా పార్లమెంట్ కో-కన్వీనర్, మండల కేంద్రానికి చెందిన కొప్పుల క్రాంతిరెడ్డి బుధవారం రాత్రి సూర్యాపేటలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. శుక్రవారం మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి క్రాంతిరెడ్డి నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మర్ల చంద్రారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, తూడి నరసింహారావు, మిర్యాల వెంకట్‌రెడ్డి, బ్రహ్మం ఉన్నారు.

రాజేందర్ కుటుంబానికి..

సూర్యాపేట టౌన్ : బీఆర్ఎస్ నాయకుడు, జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డకు చెందిన కుంటల రాజేంద్రప్రసాద్ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు. ఆయన నివాసానికి వెళ్లిన మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి రాజేంద్రప్రసాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

అర్వపల్లి : కొమ్మాల ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిర్వాహకులతో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకట్రావ్

తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తాం

● విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు
● కలెక్టర్ ఎస్. వెంకట్రావ్

అర్వపల్లి, మే 17 : చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తారని, ఎక్కడైనా తడిసిన ధాన్యం ఉంటే వాటిని కూడా కొనుగోలు చేయిస్తామని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు. మండలంలోని కొమ్మాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాయిల్ రైస్ మిల్లులకు అందజేయాలని తాసీల్దార్ డీఎస్ఓకు సూచించారు. జాజిరెడ్డిగూడెంలో మొత్తం 24సెంటర్లకు 20 సెంటర్లలో ధాన్యం కొనుగోలు పూర్తయిందని 1 సెంటర్‌లోనే 4 లారీల ధాన్యం ఉందని తాసీల్దార్ శ్రీనివాసులు జిల్లా కలెక్టర్‌కు తెలిపారు. ఐకేపీ సెంటర్‌లో ధాన్యాన్ని రేపటికల్లా కొనుగోలు చేసి లారీల ద్వారా ఎగుమతి చేయాలని ఏపీఎం మల్లేశ్‌ను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 2,30,613 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, రైతుల ఖాతాల్లో రూ.367 కోట్లు జమ చేశామని తెలిపారు. అనంతరం అమ్మ ఆదర్శ పాఠశాల పనులను తనిఖీ చేసి, జూన్ 5వరకు ఆన్‌లైన్ పూర్తి చేయాలని పీఆర్ఏఈ అశోక్‌ను ఆదేశించారు. పాఠశాలను ప్రారంభించిన తర్వాత విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలిగినా ఊపేక్షించేది లేదన్నారు. కాసర్లపహాడ్‌లో పల్లె దవాఖాన తనిఖీ చేసి తాళం వేసి ఉండడంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బంది గైర్హాజరుపై ప్రజలను ఆరా తీసి తెలుసుకున్నారు. ఆశ వర్కర్ అన్నపూర్ణ మధ్యాహ్నం 2.30 నిమిషాలకు దవాఖాన తెరిచిందని, డాక్టర్ గౌతమి గురించి ఆశ వర్కర్‌ను అడగగా అత్యవసరమై బ్యాంకుకు వెళ్లిందని తెలిపారు. విషయాన్ని ఫోన్ ద్వారా డీఎంహెచ్‌ఓకు తెలిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉదయం 9నుంచి సాయంత్రం 4గంటల వరకు పల్లె దవాఖానలో సిబ్బంది అందుబాటులో ఉండాలని, లేని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో తాసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ సందీప్‌కుమార్, ఏపీఎం మల్లేశ్, సెంటర్ ఇన్‌చార్జి యాదమ్మ, గ్రామ పంచాయతీ సెక్రటరీ మూర్తి శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

● సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్రశేఖర్

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్

బొడ్రాయిబజార్, మే 17 : రెండు రోజులుగా రాష్ట్రంలో కురుస్తున్న అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్న చంద్రశేఖర్ కోరారు. శుక్రవారం స్థానిక ధర్మభిక్షం భవనంలో ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మార్కెట్ కల్లాల్లో ఉన్న ధాన్యం పూర్తిగా తడిసిపోయిందని పండ్ల తోటలు, మామిడి, సపోట, బొప్పాయి తదితర పంటలు ఈదురు గాలులకు నేలమట్టమై తీవ్ర నష్టం వాటిల్లినట్లు తెలిపారు. అధికారులు సమగ్ర దర్యాప్తు చేసి పంట నష్టం అంచనాలను ప్రభుత్వానికి అందించాలని కోరారు. తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. సన్న రకం దొడ్డు రకం అని తేడా లేకుండా రూ.500 బోనస్‌ను వెంటనే అందజేయాలని పేర్కొన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మల్లీశ్వరి